సేవ చేసే అవకాశం ఇవ్వండి

ఎమ్మెల్యే, పాలేరు బీఆర్ఎస్ అభ్యర్థి కందాళ ఉపేందర్‌రెడ్డి

కూసుమంచి, నవంబర్ 29: తెలంగాణ రాక ముందు, వచ్చిన తరువాత రాష్ట్రంలో జరిగిన మార్పులు, సంక్షేమ పథకాలు మళ్లీ కొనసాగాలంటే బీఆర్ఎస్‌కు ఓటు వేయాలని, పాలేరు ప్రజలకు సేవ చేసే అవకాశాన్ని మరోసారి కల్పించాలని పాలేరు ఎమ్మెల్యే, బీఆర్ఎస్ అభ్యర్థి కందాళ ఉపేందర్‌రెడ్డి ఓటర్లకు విజ్ఞప్తి చేశారు. బుధవారం ఆయన మాట్లాడుతూ.. ప్రతిఒక్కరూ స్వేచ్ఛగా ఓటు హక్కు వినియోగించుకోవడంతోపాటు ఉపయోగ పడే వారికి ఓటు వేయాలని కోరారు. పాలేరులో ప్రజల దగ్గరగా ఉండి వారికి, ప్రజలతో కలిసి పోయేవారికి, మరో అవకాశం ఇవ్వాలని, ఐదు సంవత్సరాల్లో నియోజకవర్గాన్ని తీర్చిదిద్దుతానని హామీ ఇచ్చారు. మంచి పనులు చేయడానికి అవకాశం ఇవ్వాలని ఓటర్లకు విజ్ఞప్తి చేశారు. ప్రతి గ్రామానికి ఎమ్మెల్యేగా తన వంతు సహాయాన్ని ప్రభుత్వ సహకారంతోపాటు సొంతంగా నిధులు ఇచ్చానని గుర్తు చేశారు. ప్రశాంత వాతావరణంలో ఎన్నికలు జరిగేలా ప్రతిఒక్కరూ సహకరించాలని కోరారు.

మానసిక ఉల్లాసానికి పిక్‌నిక్‌లు దోహదం

రెజోనెన్స్ డైరెక్టర్స్ కొండా శ్రీధర్‌రావు, కృష్ణవేణి

డైరెక్టర్స్ కొండా శ్రీధర్‌రావు, కొండా కృష్ణవేణి

ఖమ్మం ఎడ్యుకేషన్, నవంబర్ 29: కార్తీక మాసాన్ని పురస్కరించుకొని ఖమ్మం శ్రీనగర్ కాలనీకి చెందిన రెజోనెన్స్ స్కూల్ విద్యార్థులు బుధవారం పిక్‌నిక్‌లో సందడి చేశారు. పాఠశాల డైరెక్టర్స్ కొండా శ్రీధర్‌రావు, కొండా కృష్ణవేణి మాట్లాడుతూ.. విద్యార్థుల్లో సృజనాత్మకతను, మానసికోల్లాసాన్ని పెంపొందించేందుకు ఇలాంటి కార్యక్రమాలు దోహదపడుతాయన్నారు. ఈ ఉద్దేశంతోనే చెరుకూరి గార్డెన్స్‌లో విద్యార్థులను తీసుకవచ్చి వన మహోత్సవ విశిష్టతను వివరించినట్లు తెలిపారు. అనంతరం విద్యార్థులకు పలు రకాలు క్రీడాపోటీలు నిర్వహించారు. ప్రిన్సిపాల్ ప్రసన్నరావు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

ఎన్నికల పోలింగ్‌కు ఏర్పాట్లు పూర్తి

పిండిప్రోలు ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో ఏర్పాటు చేసిన షామియాన

తిరుమలాయపాలెం, నవంబర్ 29: మండలంలోని 40 గ్రామ పంచాయతీల పరిధిలో ఎన్నికల పోలింగ్ నిర్వహణకు రంగం సిద్ధమైంది. అసంబ్లీ ఎన్నికల నిర్వహణకు అధికారులు అన్ని ఏర్పాట్లు పూర్తి చేశారు. తిరుమలాయపాలెం మండలంలో 64 పోలింగ్ బూత్‌లో ఓటర్లు తమ ఓటు హక్కు వినియోగించుకునేందుకు అన్ని ఏర్పాట్లు చేశారు. పోలింగ్ కేంద్రాల్లో తాగునీరు, షాదీఖానలు ఏర్పాటు చేశారు. గదుల్లో వెలుతురు సక్రమంగా ఉండేలా లైట్లు పెట్టారు. మండలంలో 24,159 మంది పురుషులు, 25,444 స్త్రీలు మొత్తం 49,603 మంది ఓటర్లు ఓటు హక్కు వినియోగించుకోనున్నారు. ప్రశాంతంగా పోలింగ్ జరిగేందుకు పోలింగ్ కేంద్రాలు, గ్రామాల్లో గట్టి పోలీస్ బందోబస్తు ఏర్పాటు చేశారు. మండలంలోని సమస్యాత్మక గ్రామాల్లో పోలీసులు ప్రత్యేక నిఘా పెట్టారు.

ఓటు వేయడం మన బాధ్యత

టేకులపల్లి, నవంబర్ 29: ఓటు హక్కు కలిగిన ప్రతి ఒక్కరూ తమ ఓటు హక్కును సద్వినయోగం చేసుకోవాలని. ఇది బాధ్యతపి, ఎలాంటి ప్రలోభాలకు లొంగకుండా తమ అమూల్యమైన ఓటును నిర్భయంగా వినియోగించుకోవాలని టేకులపల్లి సీఐ ఇంద్రసేనారెడ్డి అన్నారు. బుధవారం మండలం వ్యాప్తంగా ఉన్న 44 పోలింగ్ బూత్‌ల వద్ద ఏర్పాట్లను సీఐ ఇంద్రసేనారెడ్డి, టేకులపల్లి, బోడు ఎస్సైలు గన్‌రెడ్డి రమణారెడ్డి, రంజిత్‌కుమార్‌తో కలిసి పర్యవేక్షించారు. అధికారులకు పలు సూచనలు చేశారు. సీఐ మాట్లాడుతూ ప్రజాస్వామ్య దేశంలో ఎన్నికల ప్రక్రియ చాలా కీలకమైందన్నారు. ఎన్నికలకు భంగం కలిగిస్తే సహించేది లేదని, చిన్న ఘటన జరిగినా సంబంధిత అధికారులకు సమాచారం అందించాలని సూచించారు. ఓటర్లు ఎవ్వరూ సెల్ ఫోన్లు, మందుగుండు సామగ్రి, ఇంక్ బాటిల్స్, వాటర్ బాటిల్స్ పోలింగ్ బూత్‌లోకి తీసుకువెళ్లకూడదన్నారు.

సార్వత్రిక ఎన్నికలకు సర్వం సిద్ధం

ఖమ్మం రూరల్‌లో 98 పోలింగ్ కేంద్రాలు, 88,511 మంది ఓటర్లు

పోలింగ్ డిస్ట్రిబ్యూషన్ కేంద్రాన్ని సందర్శించిన జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ గౌతమ్, సీపీ

డిస్ట్రిబ్యూషన్ కేంద్రాన్ని పరిశీలించి, సిబ్బందికి సూచనలు చేస్తున్న కలెక్టర్

ఖమ్మం రూరల్, నవంబర్ 29: మండల పరిధిలోని 28 పంచాయతీలతో పాటు కార్పొరేషన్ పరిధిలోని పలు డివిజన్లకు కలిపి మొత్తం 98 పోలింగ్ కేంద్రాలను ఎన్నికల అధికారులు ఏర్పాటు చేశారు. మొత్తం 88,511 మంది ఓటర్లు ఓటు హక్కు వినియోగించుకోనున్నారు. 42,562 మంది పురుషులు ఉండగా, 45,946మంది మహిళా ఓటర్లు ఉన్నారు. మరో ముగ్గురు ట్రాన్స్‌జెండర్లు ఓటు హక్కు వినియోగించుకోనున్నారు. బుధవారం సాయంత్రంలోగానే మండలంలోని ఆయా గ్రామాల్లో ఏర్పాటు చేసిన పోలింగ్ కేంద్రాలకు సిబ్బంది చేరుకున్నారు. మండలంలోని పొన్నెకల్ గ్రామ పరిధిలోని శ్రీచైతన్య ఇంజినీరింగ్ కళాశాలలో ఏర్పాటు చేసిన పాలేరు డిస్ట్రిబ్యూటర్ కేంద్రంలో ఎన్నికల అధికారులు పోలింగ్ సిబ్బందికి ఈవీఎంలు, ఇతర సామగ్రీ అందజేశారు. డిస్ట్రిబ్యూషన్ కేంద్రాన్ని జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ వీపీ గౌతమ్, పోలీస్ కమిషనర్ విష్ణు ఎస్ వారియర్ సందర్శించారు.

పోలింగ్‌కు పకడ్బందీ ఏర్పాట్లు

1,269 మంది ఎన్నికల సిబ్బంది

అంతటా 144 సెక్షన్

కూసుమంచి, నవంబర్ 29: పాలేరు నియోజకవర్గంలోని నాలుగు మండలాల్లో పోలింగ్ ఏర్పాట్లకు అధికారులు పూర్తి ఏర్పాట్లు చేశారు. ఎక్కడా ఎలాంటి అవాంఛనీయ ఘటనలు జరుగకుండా తగిన జాగ్రత్తలు తీసుకోవడమే కాకుండా వెబ్ కాస్టింగ్‌తోపాటు ప్రత్యేక పోలీస్ అధికారుల పర్యవేక్షణలో ఏర్పాట్లు చేశారు. అందులో భాగంగా 289 పోలింగ్ కేంద్రాలను ప్రత్యేకంగా పర్యవేక్షణ అధికారులు, రూట్ అధికారులు స్క్వాడ్ ఇలా అనేక విభాగాల్లో ఎన్నికల రోజు పోలింగ్‌ను పర్యవేక్షించడానికి అన్ని ఏర్పాట్లు చేశారు. 1,269 మంది సిబ్బంది 318 మంది పోలింగ్ అధికారులు, 313 మంది సహాయకులను ఏర్పాటు చేశారు. 638 మంది పీవోలు, విధుల్లో పాల్గొంటున్నారు. అన్ని పోలింగ్ కేంద్రాల్లో సిబ్బందిని సెక్టోరియల్ అధికారి రత్నకుమారి కేంద్రాలకు సిబ్బందిని తరలించారు. తహసీల్దార్ సంపత్ కుమార్, ఎంపీడీవో రమాదేవి, బీఎల్‌వోలు పర్యవేక్షిస్తున్నారు. నాలుగు మండలాల్లో పోలింగ్ కేంద్రాలపై పోలీస్ నిఘా పెట్టారు.

ఓటర్లకు, సిబ్బందికి ఏర్పాట్లు

పోలింగ్ కేంద్రాల్లో ఓటు హక్కు వినియోగించుకునే ఓటర్లకు సిబ్బందికి తగిన ఏర్పాట్లు చేశారు. కావాల్సిన వాటిలో విద్యుత్ తాగునీరు టాయిలెట్స్‌తోపాటు పోలింగ్

పోలింగ్ సిబ్బందితో ఎలక్ట్రోలర్ అధికారి రత్నకుమారి, పోలీసులు

కేంద్రాల్లో తగిన అవకాశాలను గతం కంటే మెరుగుపరిచారు. ఖమ్మం రూరల్ మండలం తల్లంపాడు కిట్స్ కళాశాల నుంచి సిబ్బందిని తరలించారు. పంచాయతీలకు పోలింగ్ సిబ్బందిని, పోలీసులను తరలించారు.

పోలీసుల నిఘా..

రూరల్ ఏసీపీ బస్వారెడ్డి ఆధ్వర్యంలో కూసుమంచి, రూరల్ సీఐలు జితేందర్‌రెడ్డి, రాజిరెడ్డి ఆధ్వర్యంలో పోలీసులు తగిన ఏర్పాట్లు చేశారు. సమస్యాత్మకం గ్రామాలపై పోలీసులు ప్రత్యేక నిఘా ఏర్పాటు చేశారు. పోలింగ్ కేంద్రాల వద్ద 144 సెక్షన్ విధించి 100 మీటర్ల వరకు

పోలింగ్ కేంద్రాన్ని పరిశీలిస్తున్న అదనపు కలెక్టర్ మధుసూదన్ నాయక్

ఎవ్వరినీ అనుమతించకుండా ఏర్పాట్లు చేస్తున్నారు.

తగిన ఏర్పాట్లు చేయండి : అదనపు కలెక్టర్

పోలింగ్ కేంద్రాల్లో ఎక్కడా ఎలాంటి ఘటనలు జరుగకుండా చూడాలని, పోలింగ్ సిబ్బందికి ఓటర్లకు ఎలాంటి అసౌకర్యాలు కలగకుండా జాగ్రత్తలు తీసుకోవాలని అదనపు కలెక్టర్ అన్నారు. కూసుమంచి మండలం కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలను సందర్శించిన ఆయన బీఎల్‌వోలతో మాట్లాడి ఏర్పాట్లను పరిశీలించారు. టాయిలెట్స్‌తోపాటు తాగు నీరు,ఆహారం వసతి వంటి వాటిపై తగిన ఏర్పాట్లు చేయాలని సూచించారు. పంచాయతీ కార్యదర్శి శంకర్‌కుమార్, సిబ్బంది పాల్గొన్నారు.

పాలేరులో 12 ప్రత్యేక పోలింగ్ కేంద్రాలు

పాలేరు ఆదర్శ పోలింగ్ కేంద్రం

దివ్యాంగుల ఆదర్శ పోలింగ్ కేంద్రం

కూసుమంచి, నవంబర్ 29: పాలేరు నియోజకర్గంలో 12 పోలింగ్ కేంద్రాలను ప్రత్యేకమైనవిగా గుర్తించి ఏర్పాట్లు చేసినట్లు పాలేరు ఎన్నికల రిటర్నింగ్ అధికారి ఎం. రాజేశ్వరి తెలిపారు. వాటిల్లో మహిళలకు ఐదు పోలింగ్ కేంద్రాలు, దివ్యాంగులకు ఒకటి, మోడల్ పోలింగ్ కేంద్రాలు నాలుగు, యూత్ పోలింగ్ కేంద్రం ఒకటి ఏర్పాటు చేశారు. ప్రత్యేక పోలింగ్ కేంద్రాలు..

ప్రత్యేక మహిళా పోలింగ్ కేంద్రాలు

– తిరుమలాయపాలెం మండలం పోలింగ్ కేంద్ర నెం.10లో 685 మంది మహిళా ఓటర్లు జడ్పీఎస్ఎస్ సుబ్లేడు

– ఖమ్మం రూరల్ మండలం పోలింగ్ కేంద్రం నెం.134లో 703 మంది మహిళా ఓటర్లు గుర్రాలపాడు అప్పర్ ప్రైమరీ స్కూల్. 111 పోలింగ్ కేంద్రంలో 688 మంది మహిళా ఓటర్లు ప్రైమరీ పాఠశాల దానవాయిగూడెం

– కూసుమంచి మండలంలో 226 పోలింగ్ కేంద్రంలో 603 మది ఓటర్లు ప్రైమరీ స్కూల్ గోరీలపాడుతండా

– నేలకొండపల్లి మండలంలో 233 పోలింగ్ కేంద్రంలో 637 మంది మహిళా ఓటర్లు జిల్లా పరిషత్ హైస్కూల్ రాజేశ్వరపురం

దివ్యాంగుల పోలింగ్ కేంద్రం

– ఖమ్మం రూరల్ మండలం 80 పోలింగ్ కేంద్రంలో 74 మంది ఓటర్లు జిల్లా పరిషత్ గోళ్లపాడు

ఆదర్శ పోలింగ్ కేంద్రాలు...

– తిరుమలాయపాలెం మండలం 60 పోలింగ్ కేంద్రంలో 937 మంది ఓటర్లు జడ్పీఎస్ఎస్ కొక్కిరేణి

– ఖమ్మం రూరల్ మండలం 156 పోలింగ్ కేంద్రం 1026 మంది ఓటర్లు జిల్లా పరిషత్ హైస్కూల్ తల్లంపాడు, 163 పోలింగ్ కేంద్రం కొండాపురంలో 985 మంది ఓటర్లు

– కూసుమంచిలో 177 పోలింగ్ కేంద్రంలో 715 మంది ఓటర్లు ఉన్నత పాఠశాల పాలేరు

– నేలకొండపల్లి మండలంలోని 269 పోలింగ్ కేంద్రంలో 269 మంది ఓటర్లు ప్రైమరీ పాఠశాల భైరవునిపల్లి

యూత్ పోలింగ్ కేంద్రం..

– ఖమ్మం రూరల్ మండలం 119 పోలింగ్ కేంద్రంలో 76 మంది యూత్ పోలింగ్ కేంద్రం ప్రైమరీ పాఠశాల నాయుడుపేటలో ఏర్పాటు చేశారు.

అలంకారంగా పోలింగ్ కేంద్రాలు

పాలేరు నియోజకర్గంలోని 12 పోలింగ్ కేంద్రాలను ప్రత్యేక ఆకర్షణగా తీర్చిదిద్దారు. వాటిల్లో సైన్ బోర్డులు, కేంద్రాల్లో వాల్ రైటింగ్‌లు, క్లాత్ డెకరేషన్‌తోపాటు ప్రత్యేకంగా ఆకర్షించే విధంగా ముఖద్వారం ఏర్పాటు చేశారు.